# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, 29 మే 2025




# పర్వతారోహణ క్రీడకు పెరుగుతున్న ఆదరణ

### మే 29... మౌంట్ ఎవరెస్టు దినోత్సవం

1953 న్యూజీలాండ్కు చెందిన 'సర్ ఎడ్మండ్ హిల్లరీ', నేపాల్కు చెందిన 'టెన్సింగ్ నారే షెర్పా' ద్వయం తొలిసారి అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ పర్వాతాన్ని అధిరోహించి పర్వతారోహణ క్రీడా ప్రపంచ చరిత్రలో రికార్డు సృష్టించారు. 2008లో ప్రఖ్యాత పర్వతారోహకులు ఎడ్మండ్ హిల్లరీ తుది శ్వాస విడిచిన వేళ ఈ చారిత్రాత్మక ఘటనకు గుర్తుగా 29 మే 2008 నుంచి నేపాల్ ప్రభుత్వం 'అంతర్జాతీయ ఎత్తైన ఎవరెస్టు పర్వతం సముద్ర మట్టానికి 8,848, 86 మీటర్ల (29,031.7 " అడుగులు) ఎత్తున ఉన్నది. మౌంట్ ఎవరెస్టు పర్వతాన్ని నేపాలీలు 'సగరమతా' అని అలాగే టిబెటన్లు 'చోమోలున్దమా' పర్వతమని పిలుస్తారు.

1830- 43 శ్రీ మధ్య తొలిసారి సర్వే చేసిన భారత సర్వేయర్ జనరల్ 'సర్ జార్జ్ ఎవరెస్ట్' ఈ పర్వతాన్ని గుర్తించారు. వారి స్మారకార్థం ఈ పర్వతానికి 'ఎవరెస్ట్' అని నామకరణం చేశారు. అంతర్జాతీయ ఎవరెస్ట్ దినం వేదికగా పర్వతారోహకులు, ఔత్సాహిక పర్యాటక సంస్థలు పర్వతారోహణ క్రీడ పట్ల అవగాహన కల్పిస్తూ సదస్సులు, కార్యశాలలు ప్రదర్శనలు, ఆసక్తికర పోటీలు నిర్వహిస్తారు.

**పర్వతారోహణ సాహస క్రీడ ప్రమాదకరం:**
హిమాలయాల్లోని 'మహాలంగూర్ హిమల్' సబ్-రేంజ్లో అత్యంత ఎత్తైన ఎవరెస్టు పర్వతం చైనా-నేపాల్ సరిహద్దుల్లో ఉన్నది. ఎవరెస్ట్ పర్వతారోహణలో ప్రతికూల వాతావరణం, బలమైన గాలులు, అవలాంచ్ ప్రమాదాలు, అల్టిట్యూడ్ సిక్నెస్, మంచు చెరియలు విరిగి పడడం లాంటి ప్రాణాంతక ప్రమాదాలు ఉ 1 ఎవరెస్ట్ దినం' జరుపు కోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచంలోనే అత్యంత ఒటాయి. 2019 గణాంకాల ప్రకారం 306కు పైగా ఎవరెస్ట్ పర్వతారోహకులు అధిరోహించాలనే ప్రయత్నాలలో ప్రాణాలు విడవడం, అలాంటి సాహసికుల పార్థివ దేహాలు ఆ మంచు కొండల్లోనే కలవడం జరిగింది. ఆక్సీజన్ బాటిల్ వెంట ఉ న్నప్పటికీ పర్వతారోహకులు వాంతులు, అలసట, వికారం, హిమఘాతం (ఫ్రోస్బైట్), అల్పోష్ణస్థితి లాంటి పలు అనారోగ్యాల పాలు అవుతారు. పర్వతారోహణాన్ని పూర్తి చేసి గర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగా జరుగుతుంది.

**పర్వతారోహణకు పెరిగిన ఆసక్తి:**
నేటి వరకు 4,042 మంది పర్వతారోహకులు ఎవరెస్టు అధిరోహించగా, అందులో 635 మంది మహిళలు కూడా ఉన్నారు. పర్వతారోహణకు అనేక మాసాల శిక్షణ, తయారీ మరియు సమయాన్ని వెచ్చించాల్సి ఉంటుంది. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించుటకు దాదాపు 65,000 డాలర్ల రుసుము, ఖరీదైన పరికరాలు అవసరం అవుతాయి. ఎవరెస్ట్ పర్వతాన్ని అత్యధికంగా 21 సార్లు అధిరోహించిన రికార్డును 'అపా షెర్పా' మరియు 'పుర్బా షెర్పా'లు దక్కించుకున్నారు. ప్రతి ఏటా మే, సెప్టెంబర్ మాసాలు ఎవరెస్టు



ఎక్కడానికి అనువైన సీజన్లుగా గుర్తించారు. పర్వతారోహకులకు ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వరకు 19 రోజులు, అక్కడి నుండి ఎవరెస్ట్ శిఖరాగ్రానికి దాదాపు 40 రోజుల సమయం పడుతుంది. ప్రతి ఏటా దాదాపు 800 మంది ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహిస్తున్నారు. ఎన్ని అవాంతరాలు, ప్రతికూలతలు ఎదురైన పర్వతారోహకులు ఎవరెస్ట్ లాంటి అత్యంత ఎత్తైన మంచు పర్వతాన్ని అధిరోహించాలని తపన పడడం అభినందనీయం. ప్రాణాలకు తెగించి సాహసం చేసే పర్వతారోహణ సాహస వీరులకు శుభాకాంక్షలు తెలియజేద్దాం, ఆ క్రీడ పట్ల యువతను ప్రోత్సహిద్దాం.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# 7న కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి...

### పి డి యస్ యూ జిల్లా అధ్యక్షుడు అంగడి కుమార్...



**జమ్మికుంట, మే 28 (నినాదం న్యూస్)** జూన్ 7న జరిగే కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అంగడి కుమార్ పిలుపునిచ్చారు. జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిడిఎస్యు ఉమ్మడికరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు లాభాల వేటలో అక్రమ అడ్మిషన్లు చేస్తూ నియంత్రణ లేని ఫీజుల భారాన్ని విద్యార్థుల తల్లిదండ్రులపై మోపుతూ బహిరంగంగా మోసాలకు పాల్పడుతున్న ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలనీ అన్నారు. సంక్షేమ రంగంలో విద్యా రంగం పై ప్రభుత్వ%శీ% బాధ్యతారాహిత్యం మూలంగా ప్రైవేటు విద్యా వ్యవస్థ యాజమాన్యాలు పెట్టుబడులతో ప్రభుత్వాలను శాసించే స్థాయికి ఎదిగాయని, ప్రభుత్వ విద్య అంటే పేదలు, కింది కులాల వారు మాత్రమే చదువుకోవాలనే పరిస్థితికి నెట్టివేయబడిందని వారు అన్నారు. అందరికీ విద్యా, సమానమైన, నాణ్యమైన విద్యను అందించాలని నినదిస్తూ గద్దెను ఎక్కిన పాలక ప్రభుత్వాలు మాట మార్చడంతో పేదలకు విద్య అందకుండా డబ్బున్న వారికే చదువు అనే ధోరణి సమాజంలో పెరిగిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి సౌకర్యాలు లేకుండానే నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలు ఏసీ గదులలో చదువు అంటూ నర్సరీ నుండే లక్షలలో ఫీజుల మోత మోగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తే ప్రైవేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టంలో పేర్కొన్న విధంగా ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేసే విధంగా పాలక ప్రభుత్వాలు చర్యలు చేపట్టి పేదలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జమ్మికుంట మండలం నూతన పి డి ఎస్ యు కమిటీ వేశారు. జమ్మికుంట పిడిఎస్యు మండల అధ్యక్షుడిగా తాళ్లపెల్లి అంజి, మండల ప్రధాన కార్యదర్శిగా తమ్మ అరవింద్, ఉపాధ్యక్షుడిగా అంబాల ప్రసన్న కుమార్, మానంపల్లి అభిషేక్, సహాయ కార్యదర్శులుగా పెల్లబోయిన చందు, తాళ్లపల్లి అభినయ్, కోశాధికారిగా సింగిరెడ్డి సహచన్ రెడ్డి, కమిటీ సభ్యులుగా బండారి రిషిక్ , రావుల విగ్నేష్ , గాడే అరుణ్, నందకిషోర్ 11 మందితో నిర్మాణ కమిటీని ఎన్నుకున్నారు.

# ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

### -సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్





**చేవెళ్ల మే 28 (నినాదం న్యూస్):** గ్రామీణ పేద ప్రజలకు బాసటగా నిలుస్తున్న ఉపాధ్యాయుని పథకం పెండింగ్ బిల్లు విడుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కడిగాళ్ల భాస్కర్ పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంక ర్పల్లి బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం శంకర్పల్లి మండల కమిటీ అధ్య క్షుడు బోడ మల్లేష్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకో వడం కోసం శంకర్పల్లి మండల పరిధి లోని దోబీ పెట్ గ్రామానికి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలని, పట్టణ పేదలకు ఉపాధి హామీ పని అమలు చేయాలని, రోజు కూలి 600 రూపా యలు ఇవ్వాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని, ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం మే 30న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వేల మందితో ధర్నా చేపడుతున్నట్లు తెలి పారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న బిల్లులు విడు దల చేయాలని, కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పారా, కొడవలి, గొడ్డలి తదితర పనిముట్లు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్ల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని తదితర సమస్యలపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం జరుగు తుందని ఈ కార్యక్రమానికి శంకర్పల్లి మండల పరిధిలోని ఉపాధి హామీ కూలీలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పేదల పొట్ట కొట్టే కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలపై తెలంగాణ రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు మాట్లాడడం లేదని అన్నారు కేంద్రం మెడలు వంచి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో లిలిసీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నర్సింలు రవి రాములు బాల్ రెడ్డి వెంకటేశంలి ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ల దిక్సూచి, కలం వీరుడు సురవరం

### –నిజాం నిరంకుశత్వాన్ని ప్రశ్నించిన ధైర్యశాలి
### -సురవరం కు నివాళులర్పించిన టియుడబ్ల్యూజే నాయకులు



**వనపర్తి ప్రతినిధి, మే 28 (నినాదం న్యూస్)** సురవరం ప్రతాపరెడ్డి జీవితం జర్నలిస్ట్ లకు దిక్సూచి లాంటిదని టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి జయంతిని పురస్కరించుకొని టియుడబ్ల్యూజే (ఐజెయూ) వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.మాధవరావు ఆధ్వ ర్యంలో బుధవారం జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఐజేయూ నాయకులు కొంతం ప్రశాంత్, శ్రీని వాస్రావు, డి.మాధ వరావు బి.రాజు, బి.విజ య్లు మాట్లాడుతూ గోలకొండ పత్రికను స్థాపిం చి నిజాం నిరంకుశత్వాన్ని ప్రజలకు తెలియ జేసిన ధైర్యశాలి, కలం వీరుడు సురవరం అని కొనియాడారు. జాగీరుదారుల దోపిడీ, భూస్వాముల ఆధిపత్యం, హింస, దుర్భరదారి ద్ర్యం, క్రూరమయిన శిక్షలు, బానిసత్వం, నిర్బం ద వసూళ్లు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు సంకెళ్లు అని, ఆనాటి నిజాం నిరంకుశ పాలనకు ఆనవాళ్లని అన్నారు. అటువంటి విపత్కర పరిస్థితుల్లో నిద్రాణమైన తెలుగుజాతిని తట్టి లేపేందుకు ఉవ్వెత్తున ఎగసిన కలం కెరటం సురవరం ప్రతాపరెడ్డి అని చెప్పా రు. తన రచనా శక్తితో, కార్యదీ క్షతో ప్రధానంగా తెలంగాణా ప్రజల్ని జాగృత పరిచి తెలుగు సంస్కృతిని ప్రపంచానికే చాటిన మహనీయుడని అన్నారు. నిస్వార్థ రాజకీయ నాయకుడిగా, పలు సంస్థల స్థాపకుడిగా, సారస్వత భగీరథుడిగా సురవరం చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. మహిళా విద్య కోసం, బీసీ హాస్టల్ ల ఏర్పాటు లో దళిత చైతన్యానికి కీలకంగా వ్యవహరించారని అన్నారు. 1952లో వనపర్తి తొలి శాసన సభ్యునిగా ఎన్నికై వనపర్తి కీర్తిని నలు దిశలా వ్యాపింప జేశాడని అన్నారు. సురవరం జీవితాన్ని జర్నలిస్టులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో (టియుడబ్ల్యూజే(ఐజేయు) పట్టణ ప్రధాన కార్యదర్శి మన్యం, నర్సింహా రాజు, అరుణ్ రాజ్, దాచ హరీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సై భార్గవ్ పై జాతీయ

# ఎస్సీ కమిషన్కు ఫిర్యాదు

**సైదాపూర్ ఎస్సై పై చర్యలు తీసుకోండి..**
**పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశాలకు జారీ చేసిన ఎస్సీ కమిషన్...**
**బాధితుడికి న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు..**
**టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్**



**జమ్మికుంట, మే 28 (నినాదం న్యూస్)** దళిత యువకుడు బత్తుల మహేందర్ ను విచక్షణారహి తంగా చితకబాదిన సైదాపూర్ ఎస్సై భార్గవ్ పై ఎస్సీ కమిషన్ కు సాక్షాదారాలతో సహా ఫిర్యాదు చేసినట్లు రాష్ట్ర టిపిసిసిఎస్సీ డిపార్ట్మెంట్ అట్రా సిటీ రాష్ట్ర ఇంచార్జ్ టిప్పర్ అఫ్ సంపత్ తెలి పారు. వారం ఆయన హుజరాబాద్ లో మాట్లాడుతూ, ఒక దళితుడైన పీజీ చదివిన విద్యావం తుడు బత్తుల మహేందర్ పై డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ మాట్లాడుతుంటే ఇంతలో మహేందర్ కు ఫోన్ రాగా అతని ఫోన్ మాట్లాడడానికి ప్రయత్నం చేయగా నేను నీతో మాట్లాడతా ఉంటే నీవు ఫోన్ మాట్లాడతావా అనే అహంకార ధోరణితో మహేం దర్ను చితక బాధి రెండు చెవుల కర్ణభేరీలు పగిలి పోయేలా కొట్టడం జరిగిందని సంపత్ తెలిపారు. గత 15 రోజుల నుండి కొంతమంది పోలీస్ అధికారులు ఎస్ఐ భార్గవ్ ను కాపాడే ప్రయత్నం చేస్తూ కరీంనగర్ సిపి కి తప్పుడు సమాచారం తప్పుడు నివేదికలు ఇచ్చారని ఆయన పేర్కొ న్నారు. ఇప్పటికే రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, రాష్ట్ర జాతీయ ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని దళితుడైన మహేందర్ దెబ్బలు చూసి జాతీయ ఎస్సీ కమిషన్ వెంటనే స్పందించి తెలంగాణ అడిషనల్ డిజిపి లా %డ%ఆర్డర్ , కరీంనగర్ సీపీ కి వెంటనే నోటీస్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎస్సై భార్గవ్ పై ఏం చర్యలు తీసుకున్నారో నివేదిక ఇవ్వాలని ఎస్సీ కమిషన్ కోరినట్లు తెలిపారు. దళితుడైన బత్తుల మహేందర్ పై దాడి దళిత సమాజం పై దాడిగా భావిస్తున్నామని స్వాతంత్రం వచ్చి ఏండ్లు గడి చిన కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లపై దాడులు జరుగుతూనే ఉన్నాయనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను రక్షించవలసిన పోలీసులే అహంకార ధోరణితో దాడి చేస్తే ఎలా అని ప్రశ్నించారు. సైదాపూర్ ఎస్సై భార్గవ్ చేసిన పని పోలీస్ డిపార్ట్మెంట్ కే మచ్చ తెస్తుందని ఇలాంటి వ్యక్తులపై చర్య తీసుకోకుంటే ప్రజలకు పోలీసు లపై నమ్మకం పోతుందని ప్రజలకు పోలీసులపై విశ్వాసం ఉండాలంటే నిజ నిజాలు తేల్చాలని ఎస్సై భార్గవ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ జీడి రవితేజ న్యాయవాది, హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చెల్లూరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# "బ్రహ్మా కు ప్రీతి ప్రీతి పాత్రం జ్యేష్ఠ మాసం"

జ్యేష్ఠ మాసం బ్రహ్మదేవుడికి ఎంతో ఇష్టమైనది. ఈ మాసంలో ఆయనను ఆరాధించిన వారిని, బ్రహ్మదేవుడు సులభంగా అనుగ్రహిస్తాడని విశ్వాసం. ఈ మాసంలో చేసే పూజలు, జపాలు, పారాయణాదులకు విశేష ఫలముంటుందని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ఈ మాసంలో చేసే విష్ణు సహస్రనామ పారాయణం అనంత ఫలాన్నిస్తుంది. జ్యేష్ఠం తెలుగు మాసాలలో మూడవది. ఈ మాసంలో వచ్చే పర్వాలలో ఏరువాక పున్నమి, నిర్జల ఏకాదశి, దశ పాప హర దశమి, రంభా వ్రతం వంటివి ముఖ్యమైనవి. చాంద్ర మానం ప్రకారం చైత్ర, వైశాఖ మాసాల తరువాత వచ్చే జ్యేష్ఠ మాసం కూడా కొన్ని ముఖ్యమైన వ్రతాలకు, పర్వ దినాలకు ఆలవాల మైనది. పితృదేవతల రుణం తీర్చుకోవడానికి, పాపాలను హరించు కోవడానికి, దైవసేవలో తరించడానికి ఉద్దేశించిన కొన్ని పుణ్య తిథులు జ్యేష్ఠ మాసంలో ఉన్నాయి. జ్యేష్ఠ మాసంలో ముఖ్యంగా... పది పాపాలను పోగొట్టే దశ పాప హర దశమి వ్రతాన్ని జ్యేష్ఠ శుద్ధ ప్రతిపద నుండి ఆచరిస్తారు. తదియ నాడుపార్వతీదేవి ఆచరించిన 'రంభా వ్రతం', చవితి నాడు ఉమా పూజనం, షష్ఠి నాడు వివాహితలు ఆచరించే 'అరణ్య గౌరీ వ్రతం', గంగానది స్నానంతో పది రకాల పాపాలను హరించే 'దశపాప హర దశమి'.. 'త్రివిక్రమ ఏకాదశి' పేరుతో పిలిచే 'నిర్జల ఏకాదశి', విద్యారణ్యుల ఆరాధన త్రయోదశి రోజున, ఈ మాసంలోని ప్రత్యేక తిథులు. అలాగే సూర్యుడిని ఆరాధించే 'మిథున సంక్రమణం', వ్యవసాయ సంబంధ పర్వమైన 'ఏరువాక' (వృషభ పూజ) కూడా ఈ నెలలో వచ్చే విశేషాలే. ఇక, దాన ధర్మాలకు అవకాశమిస్తూ విశేష పుణ్య ఫలాలను ప్రసాదించే 'జ్యేష్ఠ పౌర్ణమి', వివాహితులైన స్త్రీలు ఆచరించే వట సావిత్రీ వ్రతం, ఏడాదిలో ఇరవై నాలుగు ఏకాశుల ఫలాన్ని నీరు, ఆహారం లేకుండా ఉంటే వస్తుందని వ్యాసుడు, భీమునికి వివరించిన "నిర్జల ఏకాదశి' ఈ మాసాన్ని ప్రభావితం చేస్తుంటాయి. జ్యేష్ఠ బహుళ ఏకాదశిని యోగినీ 'వైష్ణవ మాధ్వ ' ఏకాదశి, సిద్ధ ఏకాదశి అని కూడా అంటారు. అంటారు. కుబేరుని తోటమాలి.. కుబేరుని శాపంతో కుష్టు వ్యాధిగ్రస్తు డయ్యాడు. చివరకు ఆయన ఈ ఏకాదశి నాడు ఏకాదశి వ్రతాన్ని శాస్త్రయుక్తంగా చేశాడు. ఫలితంగా కుష్టు రోగం పోయింది. జ్యేష్ఠ బహుళ చతుర్దశి మాస శివరాత్రి ప్రదోష కాలంలో శివునికి అభిషేకం, బిల్వదళాలతో పూజిస్తే అకాల మృత్యుహరణం, యశస్సు కీర్తి, ఆరోగ్యం లభిస్తాయి.

జ్యేష్ఠ పౌర్ణమి నాడు సావిత్రీ వ్రతం ఆచరించిన వారికి సౌభాగ్యం వృద్ధి అవుతుందని విశ్వాసం. వైధవ్యం రాకుండా ఈ పర్వం చేస్తుందని, సువాసినులు, ఉపవాస దీక్షలో వుండి, వట వృక్ష పూజ చేస్తారు. అలాగే, ఈనాటి రాత్రి మర్రిచెట్టు కింద ఉన్న సావిత్రిని పూజించాలి. ఈనాడు స్త్రీలు ఉపవాసం ఉండి జలముతో వటవృక్షాన్ని తడపాలి. ఆ చెట్టు చుట్టూ ఎనిమిది సార్లు దారం చుడుతూ ప్రదక్షిణం చేయాలి. మర్నాడు సువాసినీ స్త్రీలకు భోజనం పెట్టాలి. ఆ వ్రతం చేసే స్త్రీ సర్వదా సౌభాగ్యవతి అవుతుందని ప్రతీతి. బ్రహ్మ దేవుడి ప్రతిమను గోధుమ పిండితో తయారు చేసుకుని, ఈ నెల రోజుల పాటు పూజించడం వలన విశేషమైన ఫలితాలను పొందవచ్చుని, ఆయా వ్రత గ్రంథాలను బట్టి తెలుస్తోంది. జ్యేష్ఠ మాసంలో గొడుగు, చెప్పులను అనాథలకు, నిర్భాగ్యులకు దానం చేసిన వారికి ఉత్తమగతులతో పాటు ఐశ్వర్యం ప్రాప్తిస్తాయని విష్ణు పురాణం తెలిపింది. వామన ప్రీతికి విసనకర్ర, జల కలశం, మంచి గంధం దానం చేయాలి. అలాగే నీళ్ళను దానం చేయడం వలన చాలా ఉత్తమమైన ఫలితాలు దక్కుతాయి.

–రామ కిష్టయ్య సంగనభట్ల...
9440595494

# సంప్రదాయ రీతిలో గోదావరి నవరాత్రులు



**దక్షిణ కాశీగా, నవ నారసింహ క్షేత్రాలలో ఒకటిగా, బ్రహ్మ విష్ణు మహేశ్వరుల నిలయమైన త్రై మూర్త్య క్షేత్రంగా, హైందవ సభ్యతా సంస్కృతికి ఆలవాలంగా, సనాతన సంప్రదాయాలకు పట్టుకొమ్మగా సహస్రా బ్దుల చారిత్రక, ఐతిహాసిక, పౌరాణిక నేపథ్యాన్ని కలిగిన ధర్మపురి తీర్థ, క్షేత్రరాజంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించే గోదావరి నవరాత్రి ఉత్సవాలు సంప్రదాయ రీతిలో జరుగుతాయి. జ్యేష్ఠ శుద్ధ పాడ్యమినుండి దశమి వరకు గోదావరి నవరాత్రులను నిర్వహించి, "దశపాపహర దశమి"గా దశమిని, అనంతరం "నిర్జల ఏకాదశి"ని పాటించడం క్షేత్రంలో అనాదిగా ఆచరిస్తున్న సాంప్రదాయం. జ్యేష్ఠ శుక్ల దశమి సౌమ్యవారంతో హస్తా నక్షత్రం కలిసి వచ్చినపుడు గంగావతరణం జరిగిందని వాల్మీకి రామాయణం స్పష్టం చేస్తున్నది.**

నదులను పూజించే ఆర్యుల ఆచార నేపథ్యంలోనే దక్షిణ గంగగా పేరెన్నికగన్న ధర్మపురి గోదావరికి "గంగోత్సవం" అనే పేరున నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే ఆచారం అనాదిగా అమలులో ఉంది. గోదావరి నీరు అతి పవిత్రమైంది. ఎన్నాళ్లు నిలువ ఉన్నా చెడిపోనిది. అందుకే నిర్మల నదీ జలాలను పూజించి, నదీస్నానం ఆచరించి, షోడశోపచార విధివిధాన అర్చనలు, నిత్య కార్మానుష్ఠానాలను, దానధర్మా దులను నది వద్ద నిర్వహించడం సనాతన వారసత్వ ఆచరణగా మారింది.

ధర్మపురి గోదావరి ప్రాశస్త్యం క్షేత్రం పక్కనుండే ప్రవహిస్తున్న జీవనదియైన గోదావరి విశేష ప్రాధా న్యతను కలిగి ఉన్నది. ధర్మపురి క్షేత్రానికి అరుదెంచిన గంగాదేవి, క్షేత్రంలో నిజ రూపము దాల్చి పూజా ద్రవ్యములతో శ్రీనృసింహ మందిరమునకేగి దేవదేవుని విధి విదానంగా పూజించి అనుగ్రహం పొందెనని, గౌతమునిచే తీసుకురాబడి నందున 'గౌతమి'అని, గోహత్యా పాతకమును పోగొట్టినందున 'గోదావరి' యని నామాంకితయైనట్లు స్థల పురాణాలు స్పష్టం చేస్తున్నాయి.


ఉగ్రనారసింహుని శాంతింప జేసేందుకు గోదావరిలో బ్రహ్మదేవుడు స్నానమాచరించిన ప్రదేశమునకు 'బ్రహ్మ కుండం' అని, పాపులనునిత్యం దర్శించుటతో దూరమైన మనశ్శాంతిని పొందుటకు యమధర్మరాజు స్నానమాచరించిన ప్రదేశము 'యమకుండం'గా, సర్పరూప పతిని నిజరూపం పొందుటకు సింధూదేశ వీరసేన మహారాజు పుత్రిక సత్యవతి స్నామాచరించిన స్థలము 'సత్యవతీ కుండం'గా, వశిష్ఠ, పాల, నేయి, కుండాలు, దేవతల మడుగు, ఒక్కొక్కటి పౌరాణిక ప్రాధాన్యతలను కలి గి యున్నాయి. భృగు మహర్షి శాపవిమోచనార్థం, శ్రీరామచంద్రుడు, గోదావరినదిలో, సీతాసమేతంగా స్నానమాచరించి, సైకత లింగాన్ని (రామ లింగేశ్వర స్వామి) ప్రతిష్ఠించి పూజించెనని స్థల పురాణం విశదపరుస్తున్నది. దక్షిణ దిశాధిపతియైన యముడు, దక్షిణాభిముఖియై ప్రవ హిస్తున్న గోదావరి నదిలో స్నానమాచరిస్తే అనుగ్రహిస్తాడని, "ధర్మపురిని దర్శిస్తే యమపురి ఉండదని" భావన. ఇంతటి ప్రాధాన్యత కలిగిన గోదావరి లో జరిగే నవరాత్రి స్నానాలకు సుదూర ప్రాంతాల నుండి వంశ పారంపర్యంగా, పరంపరానుగతంగా భక్తులు రావడం, గోదావరిలో మంగళ స్నానాలు ఆచరించి, ప్రధాన దైవాలైన యోగానంద, ఉగ్ర నరసింహ, వెంకటేశ్వర, ఆంజనే య, రామలింగేశ్వర, యమ ధర్మరాజ ఆలయాలలో విశేష పూజలలో పాల్గొనడం ఆనవా యితీ.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం
29 మే
2025


# వామ్మో జూన్..!

- పేద, మధ్య తరగతి కుటుంబాల్లో గుబులు
- తెరుచుకోనున్న పాఠశాలలు
- పొలంబాట పట్టనున్న రైతులు
- సగటు జీవిపై అదనపు భారం




**కోదాడ,నినాదం:** జూన్ ఈ మాసం వచ్చిందంటేనే పేద, మధ్య తరగతి కుటుంబాలకు గుబులు, ఓ వైపు సాగు పనులు..మరోవైపు పాఠశాలలు ప్రారంభం.. ముఖ్యంగా చదువుకునే విద్యార్థులున్న ఇళ్లలో జూన్ ఫీవర్ మరింత ఎక్కువగానే ఉంటుంది. ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం ఇలా అన్ని ఖర్చులూ ఒకేసారి వస్తాయి. పంటల సాగు నిమిత్తం పెట్టుబడుల కోసం రైతుల వెతుకులాట ప్రారంభం అవుతుంది. ఓ వైపు విద్యా సంవత్సరం..మరో వైపు ఖరీఫ్ సీజన్ ఒకేసారి ప్రారంభం కావడంతో అన్ని కుటుంబాలపై ఏదో ఒక రూపంలో జూన్ భారం పడుతుంది.

**బడిబాటలో..!**

మరోకొన్ని రోజుల్లో బడిగంట మోగనుంది. ఇన్నాళ్లు అటాపాటల్లో మునిగిన విద్యార్థులు బడి బాట పట్టనున్నారు. జూన్ 12న పాఠశాలలు తెరుచుకోనుండటంతో తల్లిదండ్రుల్లో టెన్షన్ మొదలైంది. పిల్లలను బడుల్లో చేర్పించడం, ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం, ట్రంకు పెట్టెలు, బ్యాగులు, ఇతర సామగ్రి కొనుగోలు, రవాణా చార్జీల వంటివి ఉంటాయి. వీటికే వేలాది రూపాయలు చెల్లించాలి. మరోవైపు ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ స్కూళ్లలో అడ్డూ అదుపు లేకుండా పెరిగిన ఫీజులను చూసి తల్లిదండ్రులు జడుసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లలో ఎల్కేజీ విద్యార్థులకే రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ స్కూళ్లలో 50 శాతం మొదటే చెల్లించాల్సి ఉంటుంది. తమ పిల్లలకు ఏది తక్కువ కాకూడదన్న భావనతో వస్తువుల ఖరీదు ఎంతైనాసరే కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్లో వాటర్ బాటిళ్లు, షూస్, పుస్తకాల బ్యాగులు.. ఇలా అన్ని రకాల వస్తువుల ధరలు పెరడగం తల్లిదండ్రులకు భారంగా మారింది. ఇక పుస్తకాలు ధరలు చూస్తే మతిపోవాల్సిందే. ఎల్కేజి, యూకేజీ పిల్లలకురూ. వెయ్యికి తగ్గకుండా నోటుబుక్స్, పుస్తకాలు అవుతాయి. ఇవన్నీ చూసి తల్లిదండ్రులు ఇప్పుడే చదువుల ఖర్చు లెక్కులేసుకుంటున్నారు.

**పెంచేస్తున్న ఫీజులు**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రతీ ఏడాది ప్రైవేట్ పాఠశాలల్లో ఏదో కొత్తదనమంటూ ఫీజులను పెంచేస్తున్నారు. పాఠశాలల మధ్య ఎంత పోటీ ఏర్పడుతున్నా ఫీజుల విషయంలో మాత్రం అందరూ కఠినంగానే వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించకపోవడం, ఉపాధ్యాయుల కొరత తీర్చకపోవడం వంటి కారణాలతో పాటు కొందరు ఉపాధ్యాయులు మొక్కబడిగా విధులు నిర్వహిస్తున్నారు. మరికొంతమంది ఉపాధ్యాయులు రియల్ ఎస్టేట్ వంటి ఇతర వ్యాపారులు చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలంటే విద్యార్థుల తల్లిదండ్రుల్లో దురాభిప్రాయం ఏర్పడింది. పేదవారైనా సరే తమ పిల్లలను మంచి చదువులు చదివించాలనే ఉద్దేశంలో ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఇదే అదునుగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్డగోలుగా ఫీజులు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్ర భారం మోపుతున్నారు. వారి జేబులను ఖాళీ చేస్తున్నాయి. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణం విద్యా వ్యాపారంగా మారింది. వీధికొక ప్రైవేట్ పాఠశాల ఏర్పాటు ఫీజులను దండుకుంటుంది. ఒక కోదాడ నియోజకవర్గం లోని 65 నుండి 70 వరకు ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయంటే ప్రైవేట్ విద్యా వ్యాపారంగా ఏ విధంగా మారిందో అర్థమవుతుంది.టెక్నో, గ్రామర్, మోడల్, కాన్సెప్ట్ వంటి తోకపేర్లు తగిలించుకుని ప్రచారంలో దూసుకుపోతున్నాయి. ఏటా 20–30 శాతం ఫీజులు పెంచుతున్నా ప్రభుత్వం కానీ.. అధికారులు కానీ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**రైతులకు పెట్టుబడి భారం...**

రైతులకు పెట్టుబడుల భారం జూన్ నెల వచ్చిందంటే రైతుల పైనా భారం ఉంటుంది. ఈ సమయంలోనే వ్యవసాయ పనులు ప్రారంభం అవుతాయి. ఇప్పటికే తొలకరి వర్షాలు కురువడంతో రైతులు సాగు పనుల్లో నిమగ్నం అయ్యారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. వీటితో పాటు దున్నకాలు, కూలీలు తదితర ఖర్చులు ఉంటాయి. మొత్తంగా సీజన్ ప్రారంభంలో ఎకరాకు కనీసం రూ.20 వేలైనా ఖర్చు చేయాల్సి ఉంటుంది. చేతిలో చిల్లిగవ్వ లేకుండా సాగు ప్రారంభించిన రైతులు పెట్టుబడి డబ్బుల కోసం వెతుకులాటలో ఉన్నారు. బ్యాంకులు, వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. మరోవైపు విత్తనాలు, ఎరువుల ధరలు ఈ ఏడాది అమాంతంగా పెరగడం రైతులకు మరింత భారంగా మారనుంది. అందుకే రైతులు పేద,మధ్యతరగతి ప్రజలు జూన్ వస్తుందంటేనే అమ్మో అనాల్సిన పరిస్థితి...

# ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్**



**చేవెళ్ల మే 28 (నినాదం న్యూస్):** గ్రామీణ పేద ప్రజలకు బాసటగా నిలుస్తున్న ఉపాధ్యాయుని పథకం పెండింగ్ బిల్లు విడుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కడిగాళ్ల భాస్కర్ పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం శంకర్పల్లి మండల కమిటీ అధ్యక్షుడు బోడ మల్లేష్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకోవడం కోసం శంకర్పల్లి మండల పరిధిలోని దోబీ పెట్ గ్రామానికి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలని, పట్టణ పేదలకు ఉపాధి హామీ పని అమలు చేయాలని, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని,ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం మే 30న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వేల మందితో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని, కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పారా,కొడవలి,గొడ్డలి తదితర పనిముట్లు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్ల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని తదితర సమస్యలపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి శంకర్పల్లి మండల పరిధిలోని ఉపాధి హామీ కూలీలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పేదల పొట్ట కొట్టే కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలపై తెలంగాణ రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు మాట్లాడడం లేదని అన్నారు కేంద్రం మెడలు వంచి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో లిలిసీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నర్సింలు రవి రాములు బాల్ రెడ్డి వెంకటేశంలి ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను తల్లిదండ్రులు కాపాడుకోవాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు
- వైరాలోని ప్రవేశించిన టీఎస్ యూటీఎఫ్ ప్రచార జాతా



**వైరా మే 28 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ బడిని కాపాడుకుందాం, పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పిద్దాం నినాదంతో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రచార జాతా నేడు వైరా మండలంలోని ప్రవేశించింది. టిఎస్ యుటిఎఫ్ ప్రచార జాతాకు వైరా పురపాలక సంఘం మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ సంఘీభావం తెలియజేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలకు అన్నీ సౌకర్యాలు వస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృఢంగా, తెలివిగా ఉండగలుగుతున్నారని, ఇప్పటికే ప్రభుత్వం పదివేల ఉపాధ్యాయ పోస్టులు నింపిందని, ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెరిగితే మరిన్ని ఉపాధ్యాయ పోస్టులు మంజూరయ్యే అవకాశం ఉందని అన్నారు. ప్రచార జాతా ద్వారా ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేపడుతున్న టిఎస్ యుటిఎఫ్ కృషిని అభినందించారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్స్, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించ బడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగి జావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహద పడతాయని తెలియజేశారు. గుడి, మసీదు, చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టు కోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు పది రోజులు పాటు ప్రచారం నిర్వహిస్తాయని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని, చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూత పడితే సమాజానికి నష్టం అని, మన ఊరు – మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించ బడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది. కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని పారుపల్లి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. వైరా పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ తదితర ఏరియాలలో మూడవరోజు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార జాతాలో సంఘం జిల్లా కార్యదర్శి డి.నాగేశ్వరరావు, డి.శ్రీనివాసరావు, వైరా ఎస్.టి.ఎఫ్ బాధ్యులు పి.ఉపేందర్ రావు, టిఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు జి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎ.సుధాకర్, సంఘం బాధ్యులు బి.రామకృష్ణ, టి.చంద్రశేఖర్, ఎస్.డేవిడ్ రాజు, కె.కృష్ణారావు, కె.రామకృష్ణ, కె.చంద్రశేఖర్, కల్లూరు మండల శాఖ అధ్యక్షులు ఆర్.నాగేశ్వరరావు, తల్లాడ మండల ఉపాధ్యక్షులు జి.ప్రగతికుమారి, విశ్రాంత ఉపాధ్యాయులు సిహెచ్.వి .కృష్ణారావు, సామినేని వెంకటేశ్వరరావు, జి.వి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు జూన్ 2న రూ.లక్షకు ఉత్తర్వులు జారీ

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి**



**వనపర్తి ప్రతినిధి, మే 28 (నినాదం న్యూస్) :** రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి ఒక లక్ష లోపు లబ్ధిదారులకు జూన్ 2న మంజూరు ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం పథకం అమలు, విధివిధానాలపై హైదరాబాద్ నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు జారీ చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద నిరుద్యోగ యువతి, యువకులకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో వారి సామర్థ్యంపై నమ్మకం పెట్టీ రాజీవ్ యువ వికాసం ద్వారా దాదాపు రూ.650 కోట్ల రూపాయల సబ్సిడీ ఇచ్చి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఆయా జిల్లాలో నియోజకవర్గాల వారీగా వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా స్క్రూటినీ చేసిన అనంతరం జిల్లా కలెక్టర్, సంబంధిత ఇంచార్జి మంత్రి ఆమోదంతో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను నాలుగు కేటగిరీలుగా విభజించి రూ.50 వేల నుండి లక్ష రూపాయల వరకు దరఖాస్తు చేసుకున్న వాటిని జూన్ 2 నుంచి 9వ తేది వరకు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించాలని చెప్పారు. మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులకు జూన్ 20 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి 30వ తేదీ వరకు గ్రౌండింగ్ అయ్యే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. రూ.1 లక్ష నుండి రెండు లక్షల వరకు జూలై మాసంలో, రూ.2 లక్షల నుండి 3 లక్షల వరకు ఆగస్టు మాసం, 3–4 లక్షల వారికి సెప్టెంబర్ మాసంలో ఇదే విధానంలో మంజూరు చేసి యూనిట్లు గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు మొత్తం రూ.134.93 కోట్లు సబ్సిడీ రూపంలో మంజూరు కాగా 28110 దరఖాస్తులు వచ్చాయని, రాజీవ్ యువ వికాసం కింద వనపర్తి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు కలుపుకొని రూ.50 వేల రూపాయల యూనిట్ల కొరకు 2777 యూనిట్లు మంజూరు కాగా కేవలం 364 దరఖాస్తులు మాత్రమే వచ్చాయన్నారు. అదేవిధంగా లక్ష రూపాయల యూనిట్లు 2045 మంజూరు కాగా కేవలం 796 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అత్యధికంగా రూ.4లక్షల రూపాయల యూనిట్లు మంజూరు కొరకు 21227 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మొదటి రూ.50 నుండి లక్ష రూపాయల వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను జూన్ 2 న ఇచ్చేందుకు ప్రణాళికలు చేసినట్టు తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పిడి డిఆర్డిఓ ఉమాదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, మైనార్టీ కార్పొరేషన్ అధికారి అఫ్జలుద్దీన్ తదితరులు విసి లో పాల్గొన్నారు

# కాంగ్రెస్‌తోనే పేదలకు పునరవాసం

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పామేన భీమ్ భరత్



**చేవెళ్ల మే 28 (నినాదం న్యూస్):** ప్రతి పేదవాడికి పునరావాసం కల్పించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ ఫామేన భీమ్ భరత్ పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం లోని శ్రీ రామ్ నగర్ , నక్కల పల్లీ, ఎథ్ బార్ పల్లి , టోల్ కట్ట గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని లబ్ధి దారులకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ నియామక పత్రాలను అందజేశారు. ఈ స్కీమ్ ద్వారా అర్హులైన పేదలందరికీ సొంత ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు వచ్చే ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను కేటాయించింది. కాగా మొదటి విడతలో సొంత జాగా ఉన్నవారికే ఇండ్లను కేటాయిస్తోంది ప్రభుత్వం. వచ్చే విడత నుంచి ఇంటి స్థలం లేని వారికి ప్లాట్ మంజూరు చేసి రూ. 5 లక్షలతో ఇల్లు నిర్మించనుంది అని తెలియజేశారు. ఎస్టీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి అదనంగా రూ. లక్ష సాయం అందించనున్నట్లు తెలిపారు. అంటే బీసీ, మైనార్టీ వర్గాలకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు సాయంగా అందిస్తుంటే, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం రూ. 6 లక్షలు సాయం అందించనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లోనూ ఈ వాగ్దానం చేసింది. ఇందిరమ్మ ఇండ్లు స్కీమ్ ద్వారా ఇల్లు కట్టుకునేందుకు ఎస్టీ, ఎస్టీలకు రూ. 6 లక్షలు, ఇతరులకు రూ. 5 లక్షలు సాయంగా అందిస్తామన్నారు ఇప్పుడు అందుకు అనుగుణంగానే హామీని అమలు చేస్తోంది అని కొనియాడారు.ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మహిళల పేరు మీదే అందించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మహిళలు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగున్నట్లే అని పేర్కొంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మహిళ పేరు మీద మంజూరు చేయనున్నట్లు తెలిపారు...

ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల కృష్ణ రెడ్డి ఎంపీటీసీ కేబుల్ రాజు ఎంపీటీసీ గణేష్ , నర్సింగ్ రావు, విఠల్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# లోతుకుంట చౌరస్తాలో భారీ రావి చెట్టు తొలగింపు

- అల్వాల్ ఐటిఐ లో పునర్ వృద్ధికి భూమిలో పాతిపెట్టారు
- ప్రమాదాలు నివారణకు చర్యలు
- నార్త్ జోన్ ట్రాఫిక్ పోలీస్ ఏసీపీ శంకర్ రాజు
- తిరుమలగిరి సీఐ మధు కృషితో పనులు పూర్తి



**అల్వాల్, మే 28 (నినాదం న్యూస్) :** రాజీవ్ రహదారి పైన లోతుకుంట చౌరస్తా బొల్లారం రాష్ట్రపతి నిర్ణయం టర్నింగ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం కాంపౌండ్ వాల్ లో ఉన్న భారీ రావి చెట్టును నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి 1 శంకర్ రాజు మరియు తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మధు నాయకత్వంలో నమస్తే బాగున్నావా బుధవారం ఉదయం నుండి ట్రాఫిక్ ను నియంత్రిస్తూ కంటోన్మెంట్ అధికారులు, విద్యుత్ శాఖ, హార్టికల్చర్ విభాగం అధికారులు సిబ్బందిసహాయంతో ట్రాఫిక్ ని నియంత్రిస్తూభారీ రావి చెట్టునులోతుగా వేర్ల నుండి దానిని తిరిగి పునర్జీవనం కోసం అల్వాల్ లోనే ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఆవరణలో పునర్ వృద్ధి కి లోతైన గుంత తీసి భూమిలో పాతిపెట్టారు, తిరు మలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ,హకీంపేట్ వై-జంక్షన్ నుండి తిరుమలగిరి ఆర్టిఏ కార్యాలయం దాకా ఉన్న రాజీవ్ రహదారి వెంబడి కీలక భాగంగా ఉంటుంది. , ఇది సికింద్రాబాద్‌ను కరీంనగర్ రామగుండం కలుపుతూ, ముఖ్యంగా సిద్ధిపేట, కరీంనగర్ వైపు అధిక ట్రాఫిక్ ఉంటుంది ప్రతిరోజు ఇక్కడ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. లోతుకుంట జంక్షన్ వద్ద ఉన్న ఒక పెద్ద చెట్టు తీవ్ర ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతూ, దాని కొమ్మలు ప్రయాణికులకూ ప్రమాదంగా మారుతున్నాయి. ఈ చెట్టు వల్ల ప్రమాదాలు సంభవించిన ఘటనలు చోటుచేసుకున్నాయి. పెద్ద వాహనాలకు అడ్డంగా ఉండే కొమ్మలు ట్రాఫిక్కు ఆటంకంగా మారి, ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగించాయి. సంవత్సర కాలంలో లోతుకుంట నుండి బొల్లారం రాష్ట్రపతి నిలయం వైపు వెళ్తున్న వాహనాల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి అందువల్ల, సంబంధిత అధికారుల అనుమతి పొందిన తరువాత లోతుకుంట జంక్షన్ వద్ద ఉన్న రావి చెట్టును విజయవంతంగా అల్వాల్లోని ఐటీఐ కాలేజీ ప్రాంగణానికి తరలించబడింది. ఈ చెట్టు ఎదుగుదల పునర్వృద్ధి ను పర్యవేక్షిస్తూ, చర్యలు తీసుకోబడతాయి. ఈ రావి చెట్టు తరలింపుతో ట్రాఫిక్ గట్టి ఉపశమనం పొందింది. ఇప్పుడు ఆర్.పి. నిలయం రోడ్డుపై నుంచి వచ్చిన వాహనదారులు అడ్డంకులు లేకుండా అల్వాల్ వైపు యూ టర్న్ తీసుకోగలుగుతున్నారు. అలాగే, అల్వాల్ నుండి ఆర్.పి. నిలయం వైపు వచ్చే వాహనాలుసులభంగా ఫ్రీలెఫ్టీసుకోగలుగుతున్నాయి. అదేవిధంగా, అంబేద్కర్ విగ్రహం కమిటీ సభ్యులతో చర్చించిన తర్వాత, ట్రాఫిక్ నిరవధికంగా పనులు చేపట్టారు. భారీ క్రేన్లు జెసిబి లు సహాయంతో విజయవంతంగా పనులు పూర్తి చేశారు . పనులు జరుగుతున్నంత సమయం పాటు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నియంత్రించారు .

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, తెలంగాణ

29 మే 2025


## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

- అనంతగిరి ఎస్సై నవీన్‌కుమార్...



**కోదాడ(అనంతగిరి), మే 28(నినాదం న్యూస్):** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అనంతగిరి ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో యువత మంచి, చెడు తెలుసుకొని క్రమ శిక్షణతో మెలగాలని, అప్పుడే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి గొప్ప స్థానానికి చేరుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం వివరిస్తూ చెడు అలవాట్లకు మొదటి నుంచే దూరంగా ఉండాలని తెలిపారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, డ్రగ్స్కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని సూచించారు. సమాజంలో పెరుగుతున్న సాంకేతికత కారణంగా చిన్న పిల్లలు సెల్ ఫోన్ వాడకం పెరగడం వల్ల ఆలోచనా విధానం మారిపోతుందని అన్నారు. ఒక పరిణతి వచ్చే వరకు సెల్ ఫోన్ ఇవ్వకపోవడం మంచిదని, ప్రతి ఇంట్లో పిల్లల ఫోన్ వాడకంపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని కోరారు.

## లబ్ధిదారుల అవగాహన కోసం ప్రదర్శన గృహాలు

- వనపర్తి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు
- ఒక్కొక్క ఇంటికి రూ.5లక్షలు కేటాయింపు
- పనుల్లో వేగం పెంచేందుకు చర్యలు
- జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.పర్వతాలు వెల్లడి






**వనపర్తి ప్రతినిధి, మే 28 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఈ హామీ మేరకు వనపర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను అధికారులు వేగవంతంగా అమలు చేస్తున్నారు. ముందుగా సొంత స్థలం ఉన్నవారికి, ఆ తర్వాత ప్రభుత్వమే స్థలం కేటాయించి ఇంటి నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా లబ్ధిదారులు సొంత స్థలం ఉంటే ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ కోరింది. దీంతో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. నిబంధనల ప్రకారం లబ్ధిదారులు తమ సొంత స్థలంలో రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవలసి ఉంది. రూ.5లక్షలతో ఎలా ఇంటిని నిర్మించుకోవాలో లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం నియోజకవర్గంలోని మండలాల్లో ప్రదర్శన గృహాల నిర్మాణాలను చేపట్టింది.

**లబ్ధిదారుల అవగాహన కోసం ప్రదర్శన గృహాలు**

లబ్ధిదారులు ఇండ్లు ఎలా నిర్మించుకోవాలో అవగాహన కల్పించేందుకు వనపర్తి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ప్రదర్శన గృహాల నిర్మాణ పనులను హౌసింగ్ అధికారులు చేపట్టారు. వనపర్తి జిల్లాలోని కొత్తకోట, వనపర్తి, ఖిల్లా ఘణపురం, పెద్దమందడి, పానగల్, మదనాపురం, వీపనగండ్ల, శ్రీరంగాపూర్, పెబ్బేరు, ఆత్మకూరు, గోపాల్ పేట, చిన్నంబావి, రేవల్లి, ఏదుల, అమరచింత మండలాల్లో ఇందిరమ్మ ప్రదర్శన గృహాల నిర్మాణ పనులు చేపట్టారు. అందులో భాగంగా వనపర్తి, కొత్తకోట మండలాల్లో చేపట్టిన గృహాలను రాష్ట్ర మంత్రులచే అధికారులు ప్రారంభోత్సవాలు చేయించారు. ఘణపురం మండలంలో సందర్శన గృహం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. పెద్దమందడి, పానగల్, మదనాపూర్ మండలాల్లో ఇండ్లు పూర్తి అయ్యాయి కానీ ఫినిషింగ్ పనులు మిగిలి ఉన్నాయి. వీపనగండ్ల, శ్రీరంగాపూర్, పెబ్బేరు, ఆత్మకూరు, గోపాల్ పేట మండలాల్లో ఇండ్లు రూఫ్ లేవల్ వరకు పనులు జరిగాయి. చిన్నంబావిలో బేస్మెంట్ లెవెల్ వరకు పనులు కాగా రేవల్లి, ఏదుల అమరచింత మండలాల్లో ఇంకా పనులు ప్రారంభం కాలేదు.

**రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం**


వనపర్తి నియోజకవర్గంలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5లక్షలు మంజూరు చేయనుంది. ఇందులోనే లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్లు పొడవు, వెడల్పు ఏరియాలో ఇంటి నిర్మాణం చేపట్టాలి. ఒక బెడ్రూం, హాల్, కిచెన్, లాట్రీన్, బాత్రూం లు ఏర్పాటు చేసుకోవాలి. ఇంత చిన్న సైజులో ఇంటి నిర్మాణం చేపట్టాలంటే ఇబ్బందులు ఏర్పడతాయని, లబ్ధిదారులు సైజును పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్పందించిన ప్రభుత్వం 600 స్క్వేర్ ఫీట్ల వరకు నిర్మించుకోవచ్చని లబ్ధిదారులకు అనుమతి ఇచ్చింది. ప్రభుత్వ నిర్ణయంతో లబ్ధిదారులకు ఊరట లభించింది.

**వనపర్తి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు**

వనపర్తి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయ్యాయని జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. పర్వతాలు వెల్లడించారు. ఫస్ట్, సెకండ్ ఫేస్ లో ఈ ఇండ్ల నిర్మాణాలు చేపడతారని, ఫస్ట్ ఫేస్ లబ్ధిదారుల లిస్టు పూర్తయిందని ఆయన వివరించారు. ఇండ్ల నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయని, ఇల్లు కట్టుకున్న వారికి బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. రెండవ విడతలో ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారుల లిస్టు సిద్ధంగా ఉందని చెప్పారు. వనపర్తి నియోజకవర్గానికి చెందిన ఇండ్ల లిస్టుకు జిల్లా ఇన్చార్జ్ మంత్రి అప్రూవల్ చేశారని తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారుల లిస్టు ఫైనల్ కోసం ఇన్చార్జ్ మంత్రికి పంపినట్లు పేర్కొన్నారు. కొల్లాపూర్, మక్తల్ నియోజకవర్గాల్లో ఉన్న మండలాల లిస్టు ఇంకా ఫైనల్ కోసం పంపలేదని ఆయన వివరించారు

## మౌలిక వసతుల కల్పనకు కృషి

- కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



**అల్వాల్, మే, 28 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతం నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్ లో 42 లక్షల రూపాయలతో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ సర్కిల్ అధికారులు ఏఈ దివ్య జ్యోతి తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో ప్రజలకు అవసరమగు రోడ్లు డ్రైనేజీ నిర్మాణంతోపాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ బైరు అనిల్, కృష్ణ గౌడ్, కిట్టు, సిద్ధిరాములు, నర్సింగ్ రావు, కావాలి శ్రీనివాస్, హబీబ్, మల్లేష్, రాజా, తోపాటు కాలనీవాసులు డానియల్, జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..

**హామీలే తప్ప అమలుకు ఉంచుకోలే**

**తడిసిన పంటలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి...!**

**వ్యవసాయ,రుణ ప్రణాళికలను విడుదల చేయాలి.**

**సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య**






**దోర్నకల్/మరిపెడ మే 28(నినాదం న్యూస్):** యాసంగి పంట కు బోనస్ వస్తుందని నమ్మకంతో రైతులు పంటలు పండించారని,కొనుగోలు కేంద్రానికి వచ్చిన తర్వాత బస్తాలు లేవని, లారీలు రావడం లేదని,నిర్లక్ష్యం చేస్తూ రైతులు మార్కెట్కు తెచ్చిన ధాన్యాన్ని తడిసి ముద్దయిన ప్రభుత్వం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని,తడిసిన ప్రతి పంటకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా శిక్షణ తరగతుల్లో భాగంగా మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక కనక దుర్గ ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన నాలుగో రోజు జరిగిన కార్యక్రమానికి ఎస్ వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన పంట కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ధాన్యం బస్తాల తడిసి రైతులు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వాలు సకాలంలో పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతుల నష్టపోతున్నారని ఆయన తెలిపారు. అంతేగాక ఈ సంవత్సరం ఇప్పటికే 10 రోజుల ముందు ఋతుపవనాలు ఇప్పటికే వచ్చాయి కానీ ప్రభుత్వం దగ్గర వ్యవసాయ ప్రణాళికలు లేకపోవటం సిగ్గుచేటని ఆయన దుయపట్టారు.2021 ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయం ప్రణాళికను తయారుచేయడంలో రద్దు చేసిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదేవిధంగా కొనసాగిస్తూ వస్తుందని ఆరోపించారు.రుణ ప్రణాళికలు సైతం ప్రకటించకుండా ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ఎలా ప్రారంభించాలని చూస్తుందని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రభుత్వం దగ్గర ఎలాంటి అంచనాలు లేకుండా మరొకసారి రైతులను మోసగించాలని చూస్తుందన్నారు.వ్యవసాయ ప్రణాళికలు,రుణ ప్రణాళిక లేకుండానే కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.రైతులకు ఎరువుల ధరల సబ్సిడీలను రద్దుచేసి ఎరువులకు,మందులకు ధరలు పెంచారని దీని ద్వారా రైతు మళ్లీ నట్లా మునిగే అవకాశాలు ఉన్నాయన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు వ్యవసాయ ప్రణాళికను రుణప్రణాళికను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంతేగాక జిల్లాలో వ్యవసాయ కూలీల పని దినాలు రోజురోజుకుపడిపోతున్నాయని ఇటీవల కాలంలో ప్రభుత్వం ప్రకటించిన మొక్కుబడిగా ఇందిరమ్మ భరోసా ప్రకటించి ఈ రోజు వరకు కూడా కూలీలకు డబ్బులు చెల్లించలేదని వెంటనే వాటిని చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోను ప్రకటించకుండా ఐదేళ్ల నుండి నిర్లక్ష్యంచేస్తుందన్నారు. కనీసం జీవ ప్రకటించిన కార్మికులు అసంఘటితరంగా కార్మికులు వారు వారి కంపెనీలలో వేతనాలు పెంచుకోవడానికి ఉపయోగపడుతుందని వీరయ్య ప్రభుత్వాలకు గుర్తు చేశారు.రైతులు, వ్యవసాయ కూలీలు ,అసంఘటనగా కార్మికులను, పట్టించుకోవాలని లేకుంటే కార్మిక వర్గం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

**చెరువులు కుంటల మరమ్మతులేవి..?**

**-జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

గత సంవత్సరం జూలై,ఆగస్టు నెలలో తీవ్ర వరద తీవ్రతకు అనేక కుంటలు చెరువులు ధ్వంసం కాగా అట్లాగే ఆకేరు పాలేరు వాగులు దెబ్బతిన్నగా వాటికి ఈరోజు వరకు కూడా ఎలాంటి మరమత్తులు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మక నేరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధన శ్రీనివాస్ అన్నారు. ఆనాడే ముఖ్యమంత్రి వచ్చి పురుషోత్తమాయగూడెం ఆఖరి బ్రిడ్జి తండావాసులకు హామీల వర్షం కురిపించిన , ప్రకటించిన హామీలు అమలు కాకపోగా కేంద్ర రాష్ట్ర బలగాలు తనిఖీలు చేసిన నేటికీ రైతులకు తగినంతగా నష్టపరిహారం అందలేదని తెలిపారు.మళ్లీ వర్షా బావ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఇప్పటికైనా ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ స్పందించి కుంటల చెరువులను వెంటనే మరమ్మతులు చేయడానికి ప్రభుత్వంతో చర్చించి,చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ సమావేశంలో. సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునుగంటి రాజన్న, సువర్ణపు సోమన్న, ఆకుల రాజు, అలవాల వీరయ్య, కుంట ఉపేందర్, కందనూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి మధుసూదన్, నాయకులు బాణాల రాజన్న,జిన్న లచ్చయ్య, బోడపట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య కందాల రమేష్,గార్ల మండల కార్యదర్శి అలవాల సత్యవతి దొంతు మమత పాల్వాయి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

**అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.**

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరలేదని సిపిఐ(ఎం ) కేంద్ర కమిటీ సభ్యులు వీరయ్య అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని అన్నారు.రైతులకు రైతు భరోసా అందించడంలో పూర్తిగా విఫలమైందని,గత ప్రభుత్వం కంటే పెంచి ఇస్తామన్న మాటను మర్చిపోయి రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.కుర్చీలను కాపాడుకోవడం కోసం మాత్రమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు..ప్రజల పక్షాన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో కొట్లాడి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరే విధంగా చూస్తామన్నారు.

## తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్




- కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, మే 28 (నినాదం న్యూస్) :** నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను బహుదూర్ పల్లి కమ్మ సంఘం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జయంతి వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలను హనుమంత రెడ్డి హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, నందమూరి తారక రామారావు అని కొనియాడారు. పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్ అన్నారు. 'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఎన్టీఆర్.అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చిన మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లి, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచాడని పేర్కొన్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చిన మహనీయుడన్నారు. "నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి" అనే సంకల్పమే ఎన్టీఆర్ లక్ష్యంతో ముందుకు సాగుతూ చరిత్రలో స్థానం సంపాదించుకున్నారన్నారు. ఈనాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తున్నదంటే అది ఆయన ఆశీర్వాదబలమే. ఆ మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు అహర్నిశలూ కష్టపడుతూనే ఉన్నాం. సమసమాజాన్ని సాధించే దిశగా అనేక నూతన సంస్కరణలు ప్రవేశపెట్టి అమలుపరిచాడు అన్నారు. తెలుగు సినీచరిత్రలో ఎవరెస్టుగా ఎన్టీఆర్ ఎదిగారు.నీతి, నిజాయతీ, పట్టుదల ఎన్టీఆర్ ఆశయ సాధనాలుగా తెలిపారు. 33 ఏళ్లు వెండితెరకు,13 ఏళ్లు రాజకీయాల్లో అద్వితీయ చరిత్ర సృష్టించారు.ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా, రైతులకు నేస్తం, అన్ని వర్గాలు కీర్తించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్.అధికారం అంటే బాధ్యత, పదవి అంటే సేవ అని నిరూపించిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఎన్టీఆర్ జయంతి వేడుకల సందర్భంగా కమ్మ సంఘం నరదేందర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన హాసితశ్రీని సన్మానించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, మే 28 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని కేడిఆర్ నగర్ 32వ వార్డుకు చెందిన వరప్రసాద్ గుప్తా కుమార్తె హాసితశ్రీ ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ ఎంపిసి గ్రూపులో 470 మార్కులకు గాను 466 సాధించింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం ఆయన స్వగృహంలో విద్యార్థినిని శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ చిరు వ్యాపారి(టీ కొట్టు) కూతురు పట్టుదలతో చదివి ర్యాంకు సాధించడం అభినందనీయమని అన్నారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన హసితశ్రీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఐఐటి ప్రిపరేషన్ కోసం తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పెండెం కురుమూర్తి యాదవ్, మాణిక్యం, నాగన్న యాదవ్, జోహెబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## జైహింద్ సభ ఏర్పాట్లను పరిశీలించిన టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్




**కుత్బుల్లాపూర్, మే 28 (నినాదం న్యూస్):** ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా నిర్వహిస్తున్న జై హింద్ యాత్ర సభ ఏర్పాట్లను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పార్టీ ముఖ్య నేతలతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి,మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ తో కలిసి మహేష్ కుమార్ గౌడ్ ఏర్పాట్లను పరిశీలించి జైహింద్ కార్యక్రమం విజయవంతం చేయడానికి సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య





**చేవెళ్ల, మే 28 (నినాదం న్యూస్):** అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు విడతల వారీగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్నామని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు.బుధవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం అంతారం, షాబాద్, సంకేపల్లి గూడ, నాగర్ కుంట మరియు హైతాబాద్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిబోయే ఇందిరమ్మ ఇండ్లకు స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ. అర్హులైన ప్రతీ ఒక్కరికి తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందన్నారు. 66 గజాల స్థలం ఉన్న ప్రతీ ఒక్కరికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నాలుగు విడతలుగా రూ" ఐదు లక్షలు ఇస్తుందన్నారు.అనంతరం లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి తమ్మలి రవీందర్ మాజీ ఎంపిటిసి చెన్నయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.